REGD. NO. M. 3152

22-5-53 శుక్రవారం

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 21 |
|---|---|---|

## వడదెబ్బకు పదిమందిపిల్లలమృతి

### కనిగిరిలో విషాదసంఘటన: త్రాగునీటికి కటకట!

నెల్లూరుజిల్లా కనిగిరి టవున్‌లో ఎండలు తీవ్రమై, గత వారంరోజులలో పదిమంది పిల్లలు మరణించారు. త్రాగునీటికి కటకటగావుంది. చెరువులో నీళ్లు అడుగంటిపోయాయి. అందులో ఒకగాడిదపడి చచ్చింది. ఆడవాళ్ళు రెండుమూడు మైళ్ళుపోయి నీళ్ళు తెచ్చుకుంటున్నారు. గత సంవత్సరం యిలాటి పరిస్థితినే భారతీదేవిగారు, జమీన్ రైతు సంపాదకుడు స్వయంగాచూచారు. పంచాయితీబోర్డు, ప్రభుత్వంగూడా తక్షణం మాకు సహాయపడాలె. —మాకినేని కొండయ్య.

# ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిగా తిరుపతి

## నిర్ణయింపబడే అవకాశాలు ఎక్కువున్నాయి:

ఆంధ్రరాజధాని నిర్ణయంకొరకు తెలుగు శాసనసభ్యుల సమావేశ తేది సమీపిస్తున్న కొద్దీ యీ విషయంలో వాదోపవాదాలు, ప్రచారాలు ఎక్కువవుతున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ విజయవాడను, కృషికార్ లోక్‌పార్టీ తిరుపతిని సూచిస్తూ వచ్చి యుండాయిగాని, కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు పార్టీ వైఖరులేమిటో బయటికి తెలియలేదు.

కాని ఈ మాసాంతంలో జరిగే సమావేశంలో యీరెండు పార్టీలుకూడా నిర్ణయం గావించ గలవు.

### ఆంధ్ర రాజకీయాలు

★

[ మా రాజకీయపరిశీలకుడు ]

## అనంతపూరు హైకోర్టుకొరకు, తిరుపతికి శ్రీ సంజీవరెడ్డి వ్యతిరేకత ?

కాంగ్రెస్ శాసనసభ్యులలో యీ విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు విజయవాడ, కొందరు విశాఖపట్నం, మరి కొందరు తిరుపతిని బలపరుస్తున్నారు. కాని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు మాత్రం తనకే దైనా అంగీకారమే నంటున్నారు ఇది పైకి చెప్పేమాట. ఆయనదృష్టి విశాఖపట్నంపై వున్నట్టు భావిస్తున్నారు.

అసలు సంజీవరెడ్డిగారికి మొదటినుండి కూడా రాజధానిగాని, హైకోర్టుగాని అనంతపురానికి తీసుకుపోయే వుద్దేశ్యముంది. అందులో హైకోర్టు తీసుకుపోవడమే ఆచరణ సాధ్యమని వారికి తెలుసు. అందువల్ల హైకోర్టు రాయలసీమకు చెందిన అనంతపురానికి పోతున్నది కాబట్టి, రాజధాని సర్కార్లలో వుండాలనేది సంజీవరెడ్డిగారి అంతరంగిక వుద్దేశ్యం. విజయవాడ కమ్యూనిస్టులకుతప్ప, మరెవ్వరికీ అంగీకారం గాదు కాబట్టి, ఎటూ వాంఛనీయ దిశలో విశాఖపట్నం సూచించడం జరిగింది కాబట్టి సంజీవరెడ్డిగారుగూడా దానినే సూచిస్తున్నారు. తిరుపతిలో రాజధాని ఏర్పాటు చేస్తే, హైకోర్టు అనంతపురానికి వచ్చే అవకాశముండదు కాబట్టి, సంజీవరెడ్డిగారు తిరుపతి పట్ల సుముఖత్వం ప్రదర్శించకుండడం జరుగుతున్నది.

కాని సంజీవరెడ్డిగారి సన్నిహిత వర్గాలలో వినవచ్చినదానినిబట్టి, తిరుపతి అంటే సంజీవరెడ్డిగారికి వ్యతిరేకతలేదని, తిరుపతిలో తాత్కాలిక రాజధానికి తగిన భవనాలులేవని, రెండు మూడు సంవత్సరాలలో హైదరాబాద్ తప్పక ఆంధ్రరాష్ట్రంలో చేరగలదనే విశ్వాసంవుండి కాబట్టి తాత్కాలిక రాజధానిమీద కోట్లు ఖర్చుపెట్టడం అయుక్తమని యిష్టంలేదని అంటున్నారు. విశాఖపట్నంలోనయితే అవసరానికి తగిన భవనాలున్నాయి. ... కాబట్టి ... యూనివర్సిటీ బిల్డింగులు ప్రభుత్వ కార్యాలయాల కుపయోగించుకోవచ్చునని, మొత్తంగా 250 యెకరాలలో నిర్మితమైన కాలనీనిగూడా తీసుకొని వుపయోగపెట్టుకోవచ్చునని, సముద్రతీరంలోవున్న జమీందార్ల వసతి గృహాలు మొదలైనవి, ... ఏర్పాటుచేసుకోవచ్చునని సంజీవరెడ్డిగారి అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది. కాని

● కొరకు 6 వ పేజీలో

వచ్చేవారం చదవండి!

## నేటి రష్యా

రచన:

జేా మాల్‌వైక్

రష్యా ఆహ్వానంపై గతమాసము ఆదేశములో పర్యటించివచ్చిన అమెరికన్ జర్నలిస్టు యీయన. ఈ వ్యాసంలో రష్యా యదార్థస్వరూపం కత్తిరింపు లేకుండా వివరించబడింది.

# వివాదప్రాంతాలు ఆంధ్రరాష్ట్రంలో చేరాలంటే రాజధానిగా తిరుపతినే నిర్ణయించాలె!

### — తెలుగు శాసనసభ్యులకు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి విజ్ఞప్తి

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఆంధ్రరాజధాని విషయమై యీక్రింది ప్రకటన చేస్తున్నారు.

ఆంధ్రరాజధానిగా తిరుపతినిగాని, ఆ దరి సరిహద్దు ప్రాంతాలలో ఒకపట్టణాన్నిగాని నిర్ణయించడం ఎంతైనా ముఖ్యం. ఇతర కారణాలెట్లున్నా, ద్విభాషా ప్రాంతంగావుండి, ఆంధ్రరాష్ట్రంలో చేరదగిన యితరప్రాంతాలు మన రాష్ట్రంలో చేరాలంటే, వారికి చేరువన ఆంధ్రరాజధాని వుండడం అవసరం. అట్లాగాకుండా, ఏ విజయవాడలోనో, విశాఖపట్టణంలోనో రాజధానిని నిర్ణయించుకుంటే తెలుగుదేశంలో చేరదలచుకున్న యితర జిల్లాలలోవున్న ఆంధ్రులకు మనరాష్ట్రంలో చేరాలనే వుత్సాహం వుండదు. అలాంటప్పుడు వారు ఏ అయిదువందల మైళ్లలోవున్న పట్టణంతో కొత్తగా సంబంధం ఏర్పాటు చేసుకోవడంకంటే యీనాటి, వందమైళ్లలోవున్న మద్రాసుతో వుండడమే తమకు లాభదాయకమని, శ్రేయస్కరమని భావించడం సహజం. అదే తిరుపతిలోనో, దాని దరిదాపుల్లోనో నిర్ణయిస్తే వారికి ఆంధ్రరాష్ట్రంలో చేరుటకు వుత్సాహముండడమేగాక, సరిహద్దు నిర్ణాయకసంఘం నియమింపబడ్డప్పుడు, మన వాదానికి ఎంతోబలం చేకూరుతుంది. అందువల్ల ఆంధ్ర శాసనసభ్యులందరూ తిరుపతినే ఆంధ్ర రాజధానిగా ఏకగ్రీవంగా నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

తిరుపతిలో తగినన్ని భవనాలులేవని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల సందేహం. కాని అచ్చటవున్న భవనాలతోనే ప్రస్తుతోద్దేశం నెరవేరగలదు. అలా కావలసి వస్తే ద్విభాషా ప్రాంతాలకు, రాయలసీమకుకూడా చాలా సన్నిహితంగావున్న నెల్లూరును నిర్ణయించడం అన్నివిధాలా సమంజసంగా వుంటుంది. నెల్లూరులో ప్రభుత్వ కార్యాలయాలకు కావలసిన భవన సౌకర్యాలు కలుగ జేసుకోవచ్చు. ఎటూ అన్ని ప్రభుత్వశాఖలు ఒకేచోటవుండే సూచనలులేవు కాబట్టి, నెల్లూరులో భవనాల కొరత వుండదని నా అభిప్రాయం. జిల్లా కార్యాలయాలు ఏ సూదూరుకో తరలిస్తే, కలెక్టరాఫీసు వగైరా ఆఫీసులు; ఏ. సి. యం. కాలేజి హైస్కూలును సి. ఏ. యం. తో కలిపి, ఆ భవనాలను తీసుకుంటే సెక్రటేరియట్‌కు, శాసనసభకు సరిపోతాయి; గవర్నరు, మంత్రులనివాసాలకు దర్గామిట్టలోని భవనాలు పుష్కలంగా సరిపోగలవు. అవసరమైతే కాలేజి భవనాలుకూడా తీసుకోవచ్చు. ఏటికితోడు నీరు, ఆహారం సమృద్ధిగావుండి తెనాలి సరకులు, పుల ఖరీదులు యితర తెలుగుపట్టణాలకంటే కొంతలో చవుకగావుండి, మెయిన్ రైలులో వుండి రాకపోకలకు అనువుగా వుంది నెల్లూరు.

అందువల్ల ఆంధ్రరాజధాని నిర్ణయములో ప్రథమస్థానం తిరుపతికి యివ్వదగిన... శ్రేయస్కరం ఏ కారణంవల్లనైనా తిరుపతిని సుముఖులు కాకుంటే, అన్నివిధాలా వుత్తమమైన నెల్లూరును నిర్ణయించవలసిందిగా ఆంధ్ర శాసనసభ్యులకు హృదయపూర్వకంగా విజ్ఞప్తిచేస్తున్నాను.

—

వంట మొదలు
వడ్డెన వరకు
అందరు నెల్లూరువారే

★ ★ ★

గోకులమహల్

26, దేవరాజుమొదలివీధి,
పి. టి. మద్రాసు

ఆరోగ్యానికి
ఆనందానికి
యిక్కడే దిగండి.

మీవాణ్ణి
సోమారెడ్డి సుందరరామిరెడ్డి.

# భూమిపై రైతుహక్కును కాపాడుటే ప్రణాళిక ముఖ్య లక్ష్యంకావాలె

గత మాసంలో ఢిల్లీలో జరిగిన కిసాన్ సమ్మేళనం మహాసభలో ఆచార్య రంగాగారిచ్చిన ఉపన్యాసాన్ని వ్యాసరూపంలో యిచ్చట యిస్తున్నాము. పంచవర్ష ప్రణాళిక, రైతుకు భూమిపైవున్న హక్కును ఎట్లా వమ్ముజేస్తూ, కేవలం కూలీరాళ్లపై ఆధారపడవలసిన అస్వతంత్ర జీవిగా తయారుజేసేదీ వివరిస్తూ, అది మంచిదిగాదని, ప్రణాళిక భూమిపై వారిహక్కును కాపాడాలని హెచ్చరిస్తున్నారు. ఇందులో రంగాగారు రైతుల నెదుర్కొంటున్న అనేక యితర సమస్యలనుగూడా చర్చించారు. అమూల్యమైన వారి అభిప్రాయాలు రైతాంగ సేవకులు తప్పక తెలుసుకోవలసియుంది.

—సం. జ. రై.




ఋతువుల విపర్యయముల బారినుండి రైతులను రక్షించేందుకు, ఆహారపదార్థాల సమృద్ధికై అధికాహారోత్పత్తి సాధించుటకు అనేక బహుళార్థ సాధక ప్రాజెక్టులు, మైనరు నీటివనరుల పనులు, వరదల నివారణా ప్రాజెక్టులు నిర్మించబడుచున్నవి. కొన్ని పరిశీలనలోగూడయున్నవి. అవి పూర్తికాబడిన తర్వాత లక్షలాది యెకరముల అదనపు భూమి సాగుచేయబడుట గాని, కోటి గాలన్ల విద్యుచ్ఛక్తి లభించుట గాని జరుగును. అందువల్ల ప్రజారోగ్యము, ముఖ్యంగా వ్యవసాయదారుల జీవనప్రమాణము యొక్క అభివృద్ధి గాంచునని నేను విశ్వసిస్తున్నాను.

ప్రజలందరియొక్క, ప్రత్యేకంగా గ్రామీణ ప్రజలు, కుటీర పారిశ్రామికులయొక్క ఉత్పత్తి శక్తిని యభివృద్ధి చేయు ప్రాజెక్టులకు ప్రణాళికలో జవహర్లాల్ నెహ్రూ నాయకత్వాన ఆధిక్యమివ్వబడుతుందని యిటీవల పరిస్థితులు విశ్వాసము కలుగజేస్తున్నాయి. జాతీయసంపద గ్రామీణ పట్టణ ప్రజలమధ్య, వృత్తి వ్యాపారస్థులమధ్యను, పారిశ్రామిక వ్యవసాయదారుల మధ్య సమానంగా పంపకం గావించబడాలని కిసాన్ సమ్మేళనము భూనాంతో కృషిచేస్తూవున్నది. రైతులకు అట్టి జనకమైన భవిష్యత్తు కలదని సాహసించి చెప్పుచున్నాను.

## రైతు సమస్యలు : ఆచార్యరంగా

కాని కమ్యూనిస్టులు, సోషలిస్టులు వ్యవసాయాభివృద్ధికై పంచవర్ష ప్రణాళికలో యివ్వబడిన ఆధిక్యతయెడ వ్యతిరేకాభిప్రాయము కలిగియున్నారు. కాని మనము అప్రమత్తులమై యుండాలి. పరిస్థితులను వున్నదివున్నట్లుగానే భావించుకోరాదు. వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించుటద్వారా, కూలీలకు న్యాయమైన జీతాలు చెల్లించుట ద్వారా, జాతీయసంపదను క్రమముగా పంపకముచేసేందుకు సాధ్యమవుతుంది. ప్రభుత్వం గమ్ములతో వ్యాపారస్థులు, పారిశ్రామికులు పోటీకి నిలవలేకపోయారు.

ప్రాజెక్టుల నిర్మాణానికి చాలవరకు కావలసిన ఖర్చులు భరిస్తూ మన రైతులు సర్వోదయ సిద్ధాంతమునకు ఆశ్చర్యపూర్వకమైన వాతావరణము దేశ వ్యాప్తముగా సృష్టించినందులకు సంతసిస్తున్నాను. అట్టినిర్మాణయుత ప్రాజెక్టుల నభివృద్ధి పరచుటలో యెక్కువ కొరత తీసుకొని పనిచేయాల్సిందిగా రైతులను కోరుచున్నాను. స్వాతంత్ర్య సంపాదనానంతరం గడచిన ఆరు సంవత్సరాల కాలంలో, అంతకు పూర్వం తక్కువ కాలంలో సాధించనదాని కన్న యెక్కువ నిర్మాణ కృషి అనగా విద్యాలయములు, హాస్పిటల్సు, రోడ్డులు, చెరువులు, బావులు, సత్రీవలు నిర్మాణమెంతో జరిగింది

యుంచుకొనాయున్నది. కొరత, కృషితోకూడిన పను శక్తిని వ్యక్తపరచుటకున్నా, సమాజములోని తదితరవర్గములతో సాటిగా స్వాతంత్ర్యం, ఆర్థిక సన్నాహాముల సమగ్రమైన అవకాశములు, పూర్తి పనికలిగియుండే హక్కులను పొందుటకు రైతులు అర్హులైయున్నారు. దురదృష్టవశాత్తు రైతులనుశ్రమించి పనిచేయుచు, లాభదాయకము గాని ఉత్పత్తిశక్తి లేనివర్గముగ ప్రణాళికయుంచుచుంది. మరియు నేటి రైతుస్వామ్యము వారి పురోభివృద్ధికి దోహదపడు కృషికి, శక్తిని చేకూర్చుటకుమారు అటంకముగాయున్నదని జాతీయ ప్రణాళికదుర్భ్రమతో వ్యవహరిస్తోంది. ప్రణాళికయొక్క ఈ దురదృష్టకరమైఖరి, భూస్వామ్యపు రద్దువల్ల స్వతంత్ర్య భారతావనిలో సాధించబడిన గొప్ప సాంఘిక అహింసాయుత విప్లవోద్దేశ్యమునకు వ్యతిరేకమైనది. మరియు రెండో ప్రపంచయుద్ధానంతరము ప్రపంచములో మరి యెచ్చటగాని లేనివిధంగా మనదేశంలో రైతువర్గం సృష్టింపబడినది. దాని ప్రధానోద్దేశ్యమునకు ప్రణాళిక వైఖరి వైరుధ్యముగా యున్నది. రైతుస్వామ్యము మన జనాభాలో అత్యధికభాగమునకు నిర్దిష్టమైనవృత్తులను చేకూర్చునట్టి, కొరత సన్నాహాములను ప్రోత్సాహపరచునట్టి, సాంఘిక

# వ్యవసాయరంగంలో సహకార విధానం అభివృద్ధిపరచాలె

ఇదంతా తమంతటతామే త్యాగముచేసి సమధిక ఉత్సాహంతో రైతులు సాధించినది తప్ప వేరు కాదు.

కాని ప్రజల విన్నపములు, నిర్మాణయుత కృషికి రాష్ట్రీయేంద్ర ప్రభుత్వములు తగిన ప్రోత్సాహమివ్వజాలక పోవుట చాల విచారకరము. పంచవర్ష ప్రణాళిక, భారతసేవక సమాజము, కమ్యూనిటీ ప్రాజెక్టులు, ప్రభుత్వపు ప్రతిపాదనలను త్వరితపరచుటకు కొంతవరకు సాయపడుతాయి. కాని ప్రజలయొక్క, ప్రభుత్వముయొక్క నైతిక శక్తిని పెంపొందించి, సహాయపడుటయే కిసాన్ సమ్మేళనము ప్రధానధ్యేయమైయున్నది.


ప్రణాళికయొక్క ప్రాజెక్టుల విభాగ విధానానికి తప్పక తోడ్పడాలి. కాని ప్రణాళిక రైతాంగముయెడ వ్యక్తపరచు సాధారణ దృష్టితో మనమేకీభవించజాలము. రైతులను, వారియొక్క సంపూర్ణమైన, అమూల్యమైన అభివృద్ధికర భాగముగా కిసాన్ సమ్మేళనము భద్రత చేకూర్చుటకు ఉద్దేశింపబడిన అత్యుత్తమ దయాకరమైన సాంఘిక యేర్పాటుగా కిసాన్ సమ్మేళనము భావిస్తున్నది. అలాంటప్పుడు మన దేశపు రైతుస్వామ్యము నభివృద్ధిపరచి, భద్రపరచి, దేశమందలి 15 కోట్ల ప్రజలకు చేయూత నొందే కాలదిక్కుత్తి. సాంఘికభద్రతలకంటే నిరుద్యోగము, కష్టాలబాధ లేకుండులాగున, సాధ్యమైనంత యెక్కువ భద్రత లభించుటకు సహాయముచేయు ప్రధానోద్దేశ్యముగా జాతీయ ప్రణాళిక ఆశయమైయుండవలెను. కాపున రైతుల ప్రయోజనముల నభివృద్ధి పరచి, రక్షణ చేకూర్చుటయే కిసాన్ సమ్మేళనము పవిత్ర కార్యము.

జాతీయ ప్రణాళిక ప్రవర్తించిన రీతి కౌలుదారుల, వ్యవసాయ కూలీల స్థితిగతుల, నభివృద్ధిపరచాలని కిసాన్ సమ్మేళనం ఆకాంక్షిస్తూయున్నది. అంతులప్రణాళిక దృష్టి పూర్తిగా భిన్నముగావుంది. మన రైతులు, సమిష్టి క్షేత్రము

● తరువాత 11 పేజీలో



కామినియాసూనె (రిజిస్టర్డు)

శిరోజములకు – మెదడుకు
అద్భుతమైన శాస్త్రోక్తమగు
తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను - మెదడును చల్లబరచి - వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును - శిరోజములకు అందమును - కాంతిని కలిగించి సుగంధ పరిమళమువలన మనమునకు సౌఖ్యమెంసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]



ఆకర్షణీయమును ప్రణానురంజకము
ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు
మీ సహవాసుల ఆనందం నొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసనద్రవ్యమును కొన్నిబొట్లు మీచే తమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమఘుమ సువాసన వెదజల్లును

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు
AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY

# అగ్నిప్రమాద బాధితులకు పౌరుల సహాయం

[3వ పేజీకొరవ]

అగ్నిప్రమాదాలను సత్వరంగా ఎదుర్కొనేందుకు అనువుగా నెల్లూరులోని ఫైర్ బ్రిగేడును సరియైన స్థితిలో నుంచవలసినదిగా మరొకరు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజలనుండి కూడా విరాళాలు సేకరించుటకు తీర్మానించారు.

ఇప్పటికే విరాళాల సేకరణకు ప్రయత్నాలు, రిలీఫ్ కార్యక్రమం ప్రారంభమైనది.

ప్రభుత్వము తరఫున రూ 4000/లు అగ్నిప్రమాద బాధితుల సహాయార్ధం ఖర్చుపెట్టుటకు పూర్తి వ్యయలయ్యాయట. రిలీఫ్ కమిటీ, కలెక్టరుగారు ఇయ్యవలె సహకరించి ఇదివరకు ఖర్చు పెట్టదలచుకున్న ద్రవ్యాన్ని నిర్మాణాత్మకంగా ఎనుముగడేలు, కాటియాకు, గడ్డి, వెదురు వగైరా గృహనిర్మాణ పరికరాలు, కొంత గుడ్డల రూపాన ఖర్చుచేయడం మంచిది. ద్రవ్య రూపాన బాధితుల సహాయమొసంగితే ఆ సహాయం గృహనిర్మాణానికి వుపయోగింపబడక యితరత్రా ఖర్చయిపోయే ప్రమాదం కూడా కలదు కావున అందరు కలిసి కట్టుగా వ్యవహరించి, బాధితులందరికి ఉచితమైన సహాయం వెంటనే కలిగించాలి.

. ఇతివరకు రు 3551-0-0 లు విరాళాలు వసూలైనవి. ఇంకా విరాళాలు సేకరిస్తున్నారు. గుడ్డలు, కలపసామాను రూపేణ బాధితులకు రిలీఫ్ కమిటీవారు సహాయం చేస్తున్నారు. మరొకరి రు 20 0-0 లు తరఫున రు 4000-0-0 లు ప్రభుత్వపూర్వకంగా ప్రభుత్వం శాంక్షన్ చేసింది. పూర్తి వివరాలు వచ్చేవారం.

### కొప్పూరులో

కొప్పూరులో 13 వ తేదీ ఉదయం 11 గం॥ లకు జంగంపేటలో ఒక పూరిల్లు తగులబడింది. కొద్ది నష్టం. 15 వ తేదీ కోవాలయంపేటలో ఒక పూరిల్లు తగులబడగా వెంటనే ఆర్పబడింది.

### పెద్దచెరుకూరులో

16 వ తేదీ 12 గంటల ప్రాంతం పెద్దచెరుకూరులో ఆదినారాయణరెడ్డి యింలోని పెద్దగడ్డి వాములు నాలుగు, చిన్నగడ్డివాము ఒకటి, జొన్న దూలాలపట్టు పెద్దకొట్టములు రెండు, పూరి పంచ ఒకటి, దగ్ధమై పోయాయి. యీ అగ్ని ప్రమాదాన్ని అదుపులో పెట్టేందుకు ఫైర్ బ్రిగేడ్ వారికి రాత్రి 12 గంటల వరకు విరామంలేకుండా చేతి నిండా పని యుండినది.

### కాసరంలో

15 వ తేదీ కలువాయిసమీపంలో వున్న కాసరంగ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించింది. షుమారు 61 యిళ్ళు, 20 గడ్డివాములు, తగులబడిపోయినవి. ఆస్తినష్టం రు 50,000/- వుంటుందని తెలుస్తున్నది. వార్త తెలియగానే తిరుపతి అగ్నిమాపక దళంవారు అచ్చటకు వెళ్ళి మంటలను అదుపులోకి తెచ్చారు. గ్రామంలో సగభాగం తగులబడి పోయిందని తెలుస్తున్నది.

### రేబాల

కోవూరుతాలూకా రేబాలలో 18 తేదీ ఒక యింటికి నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. ఆ యింటిలో చిన్న, ఒక వ్యక్తి ఒళ్లు ప్రమాదంగా కాలి, ఆసుపత్రిలో వున్నట్లు తెలుస్తున్నది.

## పర్యాలోకనం

( 8 వ పేజీకొరవ )

రక్షణ మరింత దృఢతరమౌతుంది.

బ్రిటిష్ పాలకులు నేటి రాష్ట్రాల నిర్మాణం పరిపాలనాసౌలభ్యం దృష్టితో కాకుండా, ఒకే రాష్ట్రంలో వివిధభాషల ప్రజలనుంచి, వారి మధ్య భేదభావములు సృష్టించి నిరంకుశంగా పాలించుదృష్టితోనే కలగాపులగపు రాష్ట్రాల నేర్పరిచారు. దానిని పరిపాలనా సౌకర్యమనడం హాస్యాస్పదం కాదా? భాషా రాష్ట్రాలను నిర్మించి, ప్రజలభాషలోనే పరిపాలనసాగించడం నిజమైన పరిపాలనా సౌకర్యమనిపించుకుంటుంది. అప్పుడే నిజమైన ప్రజా పాలన సాధ్యమై, ప్రజలంతా పరిపాలనలో పాల్గొని జాతీయాభివృద్ధికి కృషి చేయగలుగుతారు కదా!

# పంచాయితీఎన్నికలు

### మానేగుంటపాడు

కోవూరుతాలూకా మానేగుంటపాడు పంచాయితీకి శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. మెంబర్లుగా మారంరెడ్డి రామరాఘవరెడ్డి, కరేటి జానకిరామరెడ్డి, పెళ్ళకూరు సుందరరామరెడ్డి, తిక్కవరపు సుబ్బరామరెడ్డి, ముండ్లపూడి సుబ్బయ్య, గంగపట్నం వెంకయ్య, పాటూరు సన్యాసయ్య గారు ఎన్నికయ్యారు.

—వి. యల్. నారాయణరావు.

### పెదపుత్తేడు

11 తేదీ జరిగిన ఎన్నికలలో చిత్తలూరు యానాదిరెడ్డిగారు 423 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. సభ్యులుగా తుంగా వెంకట రమణారెడ్డి, నలబోలు బాలకృష్ణారెడ్డి, బోనుబోయిన రంగయ్య, పెండ్లి రమణయ్య, తుంగా రాఘవరెడ్డి, గోర్ల పుల్లయ్య (హరిజన) గారలు ఎన్నుకోబడ్డారు. ఎలక్షన్ తర్వాత, యీ తగాదాలవల్ల పేదవారికి యిబ్బంది కలగడం జరుగుతున్నది. ఇది లోకం తెలియని వ్యవహారం. ఎన్నికల అనంతరం అభ్యర్థుల ప్రత్యర్థుల సహకారాన్ని అభిలషించడం, వారు సహకరించి గ్రామాభ్యుదయానికి కృషి చేయడం వుచితం. ఈ గ్రామస్తులు దీనిని గమనింతురుగాక!

—ఎ. వి.

### ఉదయగిరి

14.5.53 తేదీ జరిగిన ఎన్నికలో జనాబ్ మహమ్మద్ జాఫర్ సాహెబు గారు ప్రెసిడెంటుగా ఎన్నుకోబడిరి. వీరితో పోటీచేసిన తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి పల్లెకొండ పీరయ్యగారు ఓడిపోయ్యారు. సభ్యులుగా గడ్డం వెంకటయ్య, జనాబ్ షేక్ గౌస్ మొహిద్దీన్ సాహెబ్, కేదా పీరయ్య, ఆవుల వెంకట సుబ్బయ్య, డి. దస్తగిరిసాహెబ్, జనాబ్ షేక్ గులాం దస్తమియ్యాసాహెబ్ (పాత ప్రెసిడెంటు), వల్లభోతుల గోరంట్లుగారలు ఎన్నికయ్యారు.

—గండు వెంకటాద్రినాయుడు.




Printed and Published by N Sree Rama Murthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.